# పోలీసు అమర వీరుల త్యాగాలను మరువద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



4 లో


# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 20 | అక్టోబర్ | 2024 | పేజీలు : 17




## శ్రీను ఆత్మహత్యకు బాధ్యులెవరు

కుటుంబ కలహాలని చిన్నచూపు చూస్తే నిండు ప్రాణం కోల్పోయే

వరంగల్ క్రైం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్:



# గిరిజన యువకుడి ఆత్మహత్యపై భగ్గుమన్న పాలకుర్తి



- పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన గిరిజనులు
- మద్దతు తెలిపిన సిపిఐ ఎం ఎల్ లిబరేషన్
- హై డ్రామా మధ్య ముగిసిన అంత్యక్రియలు
- మరణ వాంగ్మూలాన్ని పరిగణలోకి తీసుకొని పోలీసులు

పాలకుర్తి అక్టోబర్ 19 మేజర్ న్యూస్: భార్యాభర్తల గొడవ విషయంలో పోలీస్ స్టేషన్ లో పలుమార్లు పిటిషన్ ఇచ్చిన పట్టించుకోలేదని పిటిషన్ ఇచ్చిన యువకుడ్ని ఆటు అత్తవారి బంధువులు ఇటు పోలీసులు కొట్టిన దెబ్బలకు మానసిక ఒత్తిడికి లోనైన గిరిజన యువకుడు శుక్రవారం రోజున పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసిన గిరిజన యువకుడి మరణ వాంగ్మూలాన్ని పరిగణలోకి తీసుకోకుండా పోలీసులు హైడ్రామా మధ్య అంత్యక్రియలు ముగించిన సంఘటన పలువురిని విస్మయానికి గురి చేసింది మిగతా 2లో..

---

అందరి సహకరంతో విశ్వవిద్యాలయమును

# అభివృద్ధి చేద్దాం

కాకతీయ విశ్వవిద్యాలయ నూతన వైస్ చాన్సలర్ ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి నూతన విసిగా బాధ్యతల స్వీకరణ

2 లో





## ఎక్స్ రే యంత్రానికి మోక్షం ఎప్పుడో

నిరుపయోగంగా మూలన పడ్డ యంత్రం

ఏడాది కావస్తున్న పట్టించుకోని అధికారులు

రోగులకు అందని ఎక్స్ రే సేవలు

2 లో

# కేటీఆర్‌కు పిచ్చి పట్టింది

అధికారం లేకపోయే సరికి కేటీఆర్ ఆగం ఆగం అయితుండు

మూసీ పునర్జీవన పనులు ప్రారంభం కాకముందే అవినీతి జరిగింది అనడం సిగ్గుచేటు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



5 లో



### గిరిజన యువకుడి ఆత్మహత్యపై

# భగ్గుమన్న పాలకుర్తి



మొదటి పేజీ తరువాయి..

ఆదివారం గిరిజన యువకుడి ఆత్మహత్యకు పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలగడమే కారణమని పోలీస్ స్టేషన్ను ముట్టడించి నా గిరిజనులు గిరిజన యువకుడి మరణానికి కారణమైన పోలీసులను అరెస్టు చేయాలని వారిని సస్పెండ్ చేయాలని సుమారు నాలుగు గంటల పాటు గిరిజనులు వారికి మద్దతుగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ తదితర ప్రజా సంఘాలు మద్దతుతో పాలకుర్తి అట్టుడికింది చివరికి పోలీసుల హైడ్రామా రాజకీయ నాయకుల వర్తిల్లతో గిరిజన యువకుడి అంత్యక్రియలు ముగిశాయి ఓ దళారీ రాజకీయ నాయకుడిని కాపాడేందుకే స్థానిక ఎమ్మెల్యే జోక్యంతోనే గిరిజనులను మెప్పించి సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు కాగా గిరిజన యువకుడి మృతదేహంపై పలు రాజకీయ పార్టీలకు గిరిజన సంఘాలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి గిరిజన యోగి కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుమ్మడి సాంబయ్య జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య జీడి సోమయ్య కొనకటి కళింగరాజు లకావత్ నాగరాజ్ లక్కవతి యాకూబ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ రే యంత్రానికి మోక్షం ఎప్పుడో



గణపురం అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎక్స్ రే యంత్రం నిరుపయోగంగా ఉంటుంది. సంవత్సర కాలంగా మూలన పడి ఉంది. ఆస్పత్రికి వచ్చే రోగులకు అత్యవసర సేవల్లో భాగంగా ప్రభుత్వం ఎక్స్ రే యంత్రాన్ని గణపురం ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసింది. మొదట్లో కొన్ని రోజులపాటు ప్రత్యేకంగా ఎక్స్ రే కోసం సిబ్బందిని ఏర్పాటు చేసి సేవలందించారు. అనంతరం ఇక్కడ పనిచేసిన సిబ్బందిని మరో చోటికి పంపించడంతో ఎక్స్ రే యంత్రం మూలన పడింది. గత నెలలో జిల్లా వైద్యాధికారి మధుసూదన్ కూడా ఆసుపత్రిని సందర్శించిన సమయంలో త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు సేవలు మాత్రం ప్రారంభం కాలేదు. రోగుల సౌకర్యం కోసం ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే ఎక్స్ రే యంత్రాన్ని ఉపయోగంలోకి తెచ్చి పేద ప్రజలకు సేవలు అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీను ఆత్మహత్యకు బాధ్యులెవరు

**కుటుంబ కలహాలని చిన్నచూపు చూస్తే నిండు ప్రాణం కోల్పోయే**

**పోలీసులు సకాలంలో కౌన్సిలింగ్ ఇస్తే మనుసు మారేదేమో**

**తొందర పడకుండా కుటుంబం కోసం ఆలోచిస్తే బతికే వాడేమో**

**కారణం ఏదైనా జరగాల్సిన నష్టం జరిగింది పోయింది**

వరంగల్ క్రైం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ ( సూర్య) :పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద శ్రీనివాస్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మానవ సమాజాన్ని కుదిపి వేస్తోంది. క్షనికావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రాణాలు కోల్పోయి భార్య పిల్లలను రోడ్డున పడేసింది. కుటుంబం గొడవే కదా అని పోలీసులు చిన్న చూపు చూడక పోయినా కుటుంబం కోసం భాధితుడు ఆలోచించిన ఇంత పెద్ద నష్టం జరగకుండా ఉండేది. శ్రీనివాస్ ఆత్మ హత్యకు కారకులు పోలీసులా తొందరపాటు నిర్ణయం తీసుకున్న భాధితుడా కుటుంబం గొడవలు తెలిసిన బంధువులదా మృతవు ఒడిలోకి తీసుకున్న కాలానీదా కారణం ఏదైనా శ్రీను మరణం సమాజాన్ని ఆలోచింప చేస్తుంది అనడంలో సందేహం లేదు.

### స్టేషన్ ముందు టెన్షన్

లకావత్ శ్రీనివాస్ హాస్పత్రిలో చికిత్స పొందుతు మరణించిన విషయం తెలియగానే గ్రామస్తులు బంధువులు కుటుంబ సభ్యులు స్థానిక పాలకుర్తి స్టేషన్ ముందు నిరసన తెలపడంతో టెన్షన్ వాతావరణ నెలకొంది. జనగాం డిసిపి రాజమహేంద్ర నాయక్ బంధువులకు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా శ్రీను మృతికి కారణమైన ఎస్ఐ, సీఐ రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని బాధ్యులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని బంధువులు, గిరిజన సంఘం నాయకుల డిమాండ్ చేయడంతో ఉత్కంఠ వాతావరణం చోటు చేసుకుంది.





### కుటుంబానికి న్యాయం చేయాలి

శ్రీను మరణం ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని బౌతిక దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీను చావుకి చాలా కారణాలు ఉన్నాయని భార్య రావడం లేదని పోలీసులను ఆశ్రయిస్తే కాంగ్రెస్ నేతల మాటలు విని పోలీసులు కొట్టడం బాధకారం అని విచారం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి భాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### మృతదేహం తరలింపులో ఉత్కంఠ

శ్రీను మృతదేహం ఎంజీఎం మార్చురి నుండి స్వగ్రామానికి తరలించాలని బంధువుల పట్టు బట్టారు. అప్పటికే శ్రీను స్వగ్రామంలో వందల మందితో ప్రజా సంఘాలు దళిత సంఘాలు ధర్నాకు సిద్ధంగా ఉన్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వగ్రామానికి కాకుండా వేరే చోటికి తరలించే ప్రయత్నం చేయగా పోలీసులకు మృతుడి కుటుంబ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. శవాన్ని దహన సంస్కారాల కోసం రహదారి పైనే బంధువులు చితి పేర్చే ప్రయత్నం చేయడం ఘర్షణ వాతావరణానికి దారి తీసింది.

### స్వగ్రామంలో అంత్యక్రియలు

శ్రీను మృతదేహాన్ని వరంగల్ మార్చురి నుండి ఇతర చోటుకు పంపాలని పోలీసులు స్వగ్రామానికి పంపాలని కుటుంబ సభ్యుల మధ్య గొడవ సర్దుమనిగి చివరికి స్వగ్రామానికి చేరుకుంది. గిరిజన సంఘాలు ప్రజా సంఘాలు ప్రజాప్రతినిధులు ఎవరికి వారే డిమాండ్ చేసిన రోజంతా ఉత్కంఠ వాతావరణంలో శ్రీను ఆత్మహత్య అందర్నీ కలిసివేసింది. న్యాయం ఏం జరిగినా బాధ్యులకు ఎలాంటి శిక్ష పడిన జీవితకాలం శిక్ష భారం కుటుంబ సభ్యులు మోయాల్సిందే.

# అందరి సహకరం తో విశ్వవిద్యాలయమును అబివృద్ధి చేద్దాం

**కాకతీయ విశ్వవిద్యాలయ నూతన**

**వైస్ ఛాన్సలర్ ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి**

**నూతన విసిగా బాధ్యతల స్వీకరణ**

హసన్పర్తి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): సమిష్టి కృషితో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేద్దాం అని కే యు నూతన వైస్ ఛాన్సర్ ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం కేయూలో నూతన వైస్ ఛాన్సర్గా బాధ్యతలు స్వీకరించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పుష్పగుచ్చం తో వైస్ ఛాన్సలర్కు స్వాగతం పలికారు. అనంతరం ఆచార్య ప్రతాపరెడ్డి వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించారు.





విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి అందరి సహకారం అవసరమన్నారు. అనంతరం పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ సుకుమారి, డాక్టర్ ఎం.నవీన్, డాక్టర్ చిర్రా రాజు, పుల్లూరి సుధాకర్ తో పాటు, పలువురు డీన్ లు, ప్రిన్సిపాల్ లు, విభాగ అధిపతులు, అసోసియేషన్స్ బాధ్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా కల్లుగీత కార్మిక సంఘ 67వ వార్షికోత్సవం

### కల్లుగీత కార్మికులందరూ ఐక్యంగా ఉండాలి

### మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

నెల్లికుదురు అక్టోబర్ 19 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామాంజపురం గ్రామంలోకల్లుగీత కార్మిక సంఘం67వ వార్షికోత్సవాన్ని శనివారం కల్లుగీతకార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,జెండా ఆవిష్కరించారు.అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూగౌడ కార్మిక సంఘం అభివృద్ధి దిశగా నడవాలంటేకల్లుగీత కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు.మనం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామసొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ,మాజీ ఎంపిటిసిబత్తినిఅనిల్ గౌడ్ ,మండల కమిటీ సభ్యులుశీలం చిన్నలక్ష్మయ్య,సోమయ్యతదితరులు ఉన్నారు.

# రికార్డులు సక్రమంగా నిర్వహించండి

### పరకాల ఏసిపి కిషోర్ కుమార్



దామెర సూర్య(మేజర్ న్యూస్): పోలీస్ స్టేషన్ ను పరకాల ఏసిపి కిషోర్ కుమార్ వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించి తనిఖీ చేశారు. స్టేషన్ సందర్శించిన అనంతరం ఏసిపి సురేష్ కుమార్ కు స్టేషన్ అధికారులు, సిబ్బంది గౌరవ వందనంచేశారు. అనంతరం సన్నిహిత కేంద్రంలో ఫిర్యాదుల స్థితి గతులను తెలుసుకొని రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసిపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ,పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు.ఫిర్యాదును క్షేత్ర స్థాయిలో సమగ్రంగా, సక్రమంగా పరిశీలించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు,ఎస్సై కొంక అశోక్, ఏ ఎస్సైలు రమేష్, యాకయ్య, హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్, హోంగారడ్స్ ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన



చెన్నారావుపేట అక్టోబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం చెన్నారావుపేట గ్రామ శివారులోని ఈర్య తండా అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధరంసోతు స్వాతి-రవి దంపతుల ద్వితీయ కుమారుడు యోహాన్ పాల్ అనే చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని చేయించారు. అదేవిధంగా సెకండ్ ఎన్ హెచ్ డే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పవన కుమారి, ఏఎన్ఎం పుష్పలత, ఆశా కార్యకర్త సుశీల, తల్లులు మౌనిక, సువర్ణ, పావని, అంజలి, చిన్నారులు పాల్గొన్నారు.

# అదనపు షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి



## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 19 (మేజర్ న్యూస్): మల్లంపల్లి, జంగాలపల్లిమార్కెట్ లలో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మల్లంపల్లి గ్రామపంచాయితీ ఆవరణంలో ఉన్న మార్కెట్లో, జంగాలపల్లిలోని మార్కెట్లో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు మీద పేదవారు, చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చెయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, అమ్ముకొని వారికి





ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ అవసరం ఉన్నందున నిర్మించుట జరుగుతుందని అన్నారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, చుట్టూ స్టెన్స్ కొట్టించాలని అధికారులను సూచించారు. ఎంబి రికార్డ్ ప్రకారమేబిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటేబిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఏపిఓ రాజు, జేఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, పంచాయితి సెక్రటరీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే సైబర్ నేరాలు నివారించవచ్చు



### సైబర్ నేరాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు

### అవగాహన కల్పించిన ఎస్ఐ

నెల్లికుదురు అక్టోబర్19మేజర్ న్యూస్(సూర్య) అవగాహనతోనే సైబర్ నేరాలు నివారించవచ్చని ఎస్సై రమేష్ బాబు అన్నారు.శనివారంమండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సెబర్నేరాలపై అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్లు కనిపిస్తున్నాయని సామాజిక మాధ్యమల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీదీని ప్రభావం సైబర్ నేరాలపై రెట్టింపుగా ఉందనిఅన్నారు.ఏదో ఒక లింకు పంపించిఆశ చూపడంతో అమాయక ప్రజలువారు వచ్చి లో పడి నిలువునా దోపిడీకి గురవుతున్నారని,అపరిచిత వ్యక్తులతోసామాజిక మాధ్యమాలలోవర్షాలు పెంచుకోవద్దని,పండుగలు షాపింగ్ లోఉచిత కూపన్లపేరుతోవ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని అన్నారు. బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని సైబర్ నేరగాళ్లు ఆధార్ నెంబరు ఎటిఎం నెంబర్లు పనిచేయడం లేదనిఆరు గెలుచుకున్నారని మనీ ఇన్వెస్ట్ పేరుతో,క్రెడిట్ కార్డులిమిట్ పెంచుతామని రకరకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.మనం ఎంత జాగ్రత్తగా ఉంటే అంతగా సైబర్ నేరాలను నివారించవచ్చు అనిఅన్నారు.ప్రజలలో విస్తృతంగాఅవగాహనతో సైబర్ నేరాలను కట్టే విధంగా వాలంటీర్లకు పిలుపునిచ్చారుసైబర్ నేరాలకు గురైతేవెంటనే1930 కి ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి,కానిస్టేబుల్ సత్యనారాయణ,అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమర వీరుల త్యాగాలను మరువద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: శాంతి భద్రతల పరి రక్షణకై ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమర వీరుల స్థూపం వద్ద కు చేరుకోని అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాటాడుతూ నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెల కొందని తెలిపారు. అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తేదీ వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమములో డిసిపిలు రవీందర్ , అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, రవితో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది,పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.



# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

కాశిబుగ్గ 19 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం ఇన్ ఫాంట్ జీసస్ హై స్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర 9వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్గరల్స్ 2024-2025 ఛాంపియన్షిప్ వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ప్రారంభించారు.అనంతరం క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులచే ఎమ్మెల్యే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసీ జాతీయస్థాయి పోటీలలో పాల్గోనేలా క్రీడాకారులను తయారు చేయాలని తెలిపారు. పోటీ తత్వం ఉంటేనే క్రీడల్లో మరింతగా రాణించగలుగుతారని అన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చు కోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ సిఎం రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి ఉద్యోగ అవకాశం ఆర్థిక సాయం మరియు ఇంటి స్థలం కేటాయిస్తూ గౌరవించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఒలంపిక్



అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి అజీజ్ ఖాన్, కైలాష్ యాదవ్, స్కూల్ ప్రిన్సిపాల్ మరియమ్మ,సాఫ్ట్ బాల్ జాయింట్ సెక్రటరీ శోభన్,రాజేందర్ జిల్లా డివైఎస్ఓ సత్యవాణి,దివ్య, కార్పొరేటర్స్ తుర్పాటి సులోచన - సారయ్య, జన్ను శీభరాణి - అనిల్ కుమార్, ఆత్మకూర్ వైస్ చైర్మన్ తగేళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థి విద్యార్థినీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

### గణపసముద్రం, పాండవులగుట్ట, కొడవటంచ, నాపాక ప్రాంతాలకు మహర్దశ

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### రాష్ట్ర పర్యాటకశాఖ అధికారులతో కలిసి పర్యటన



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 19 మేజర్ న్యూస్: భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం,రేగొండ,చిట్యాల మండలాల్లో ని గణపస ముద్రం, పాండవులగుట్ట, కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహస్వామి, నాపాక ఏకశిల శ్రీ సర్వోతోభద్ర దేవాలయం ప్రాంతాలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాలకు మహర్దశ పట్టణం ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ అన్నారు. శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని గణపురం మండలంలోని గణపసముద్రం, రేగొండ మండలం పాండవుల గుట్ట, కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, చిట్యాల మండలం నైన్ పాక ఏకశిల శ్రీ సర్వతోభద్ర దేవాలయాన్ని రాష్ట్ర టూరిజం సీఈ వెంకటరమణ, జీఎం(ప్రాజెక్ట్స్) ఉపేందర్ రెడ్డి, డీఈ ధన్ రాజ్, కన్సల్టెంట్ కిషోర్ ఆయా మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవో, ఫారెస్ట్, ఎండోమెంట్ ఇతర శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు, ఎండోమెంట్ అధికారులు అతిథులకు పూర్ణ కుంభం, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అభివృద్ధి కొరకు ఇదివరకే ప్రభుత్వం రూ.12.15 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గణపసముద్రం, పాండవుల గుట్ట, నాపాక అభివృద్ధి కొరకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.



ఆయన వెంట వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు సజావుగా జరగాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్: పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోళ్లు జరగాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శనివారంపత్తి కొనుగోలు కి సంబందించి పత్తి మిల్లుల్లో చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి సీసీఐ , మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు . ప్రతీ పత్తి మిల్లులలో ఎప్పటికప్పుడు తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరుగకుండాఅధికారులు తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతులు తమ ఆధార్ నెంబర్ను ఎన్రోల్ చేసుకొని పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు.రూ.7,521 గా ప్రభుత్వం గిట్టుబాటు ధరను ప్రకటించిందని, బ్యాంకు ఖాతాను ఆధార్ నెంబర్తో లింక్ చేసుకోవాలని తెలిపారు. దళారుల ను నమ్మి మోసపోవద్దని, సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు . పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు పత్తి తేమ, నిబంధన ల పైన అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు.





### ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

19 వ వార్డు హర్ష నగర్ లో జరుగుతున్న ఎల్. ఆర్. ఎస్ ప్రక్రియ ను కలెక్టర్ స్వయం గా వెళ్లి పరిశీలించారు ఎర్ర అంజయ్య అనే వ్యక్తి తన ఓపెన్ ప్లాట్ కి సంబందించి ఎల్. ఆర్. ఎస్ కి దరఖాస్తు చేసుకోగా క్షేత్ర స్థాయి పరిశీలన కి వెళ్లిన మున్సిపల్ అధికారులను ఎల్ ఆర్. ఎస్ వెరిఫికేషన్ ను ఏవిధం గా చేస్తున్నారని, ఆన్లైన్ లో ఎలా నమోదు చేస్తున్నారనే విషయం పై వివరాలని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు . ఎల్. ఆర్. ఎస్ దరఖాస్తు లను ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి పరిశీలిస్తున్నామని , పరిశీలన అనంతరం ఆన్లైన్ లో నమోదు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కలెక్టర్ కి వివరించారు.



## అఖిల్ కుటుంబానికి రూ.62 వేల 83 ఆర్థిక సహాయం

### ఉప్పరపల్లి ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారులు

### దాతలకు ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు



చెన్నారావుపేట అక్టోబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గుల్లపల్లి కుమారస్వామి మమతల కుమారుడు అఖిల్ (22) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి ఉద్యోగ, వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్, గుళ్ళపల్లి స్వామిలతో పాటు మరికొంత మంది సలహా మేరకు ఈ సమాచారాన్ని గ్రామ పెద్దలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వ్యవసాయదారులు, దాతల సహకారంతో రూ.62 వేల 83లు జమ చేసి అఖిల్ కుటుంబానికి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా పోస్టాఫీసులో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. అనంతరం గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ యువకులు మీ ప్రయాణంలో హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకుని కుటుంబ బాధ్యత తీసుకోవాలని ఆపదలో అనునిత్యం వెన్నంటే ఉంటూ ఎన్నో కుటుంబాలకు డొనేషన్లు చేస్తూ సహకరిస్తున్న గ్రామ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.అఖిల్ తల్లిదండ్రులు మాట్లాడుతూ సాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు గుళ్ళపల్లి రమేష్, గుల్లపెల్లి పెద్ద వెంకన్న, మాడ్గుల కుమార్, పోస్ట్ సాంబరెడ్డి, గుల్లపెల్లి రాజారామ్, గుల్లపెల్లి స్వామి, గుల్లపెల్లి వెంకన్న చిన్న, గర్నపెల్లి జైపాల్, గుల్లపెల్లి రాజు, పరికి మధుకర్, కుక్కల సతీష్, బొమ్మెర సతీష్, రుద్ర రాజు, సమ్మెట నగేష్, నవిండ్ల పవన్ లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు పిచ్చి పట్టింది

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ : కేటీఆర్ కి పిచ్చి పట్టి అధికారం లేకపోయే సరికి ఆగం ఆగం అయితున్నాడని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రూ. 28 కోట్ల నిధులతో హనుమకొండ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు జిఓ అందచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు జిల్లా ప్రజల పక్షాన, విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు, మేధావులకు విద్య వేదిక హనుమ కొండ పాలిటెక్నిక్ కాలేజి అన్నారు. నాడు నెహ్రూ ఆధ్వర్యంలో భవన నిర్మాణం మళ్లీ నా చేతుల మీదుగా అమలు చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రభుత్వం గారడి ప్రభుత్వం కాదని చెప్పిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే పశ్చిమ నియోజకవర్గంలో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే దిశగా వెళ్తున్నామని చెప్పారు. నూతన భవన నిర్మాణ పనులను కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. రానున్న అతి కొద్ది రోజుల్లో కొత్త వరంగల్‌ను చూడబో తున్నామని పేర్కొన్నారు. మురికి తీసి పునర్జీవం చేద్దామని ప్రభుత్వం చూస్తుం టే ప్రతి పక్ష పార్టీలు ప్రజలను తప్ప ద్రోవ పట్టిస్తున్నాయన్నారు. 10 ఏళ్ల అవినీతి లో ఏర్పాటు చేసుకున్న ఫామ్ హౌస్ లు , బంగ్లాలు కూలిపోతాయని మూసి ప్రక్షాళన పునర్జీవన ప్రక్రియ కు అడ్డుపడుతున్నారని చెప్పారు. ప్రతి అంశం పట్ల ఇక నుంచి ప్రజలే బుద్ధి చెప్తారని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం పాటు పడుతుంటే యుట్యూబ్ ఛానల్స్ లతో ప్రతి పక్షాలు పబ్బం గడుపుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా మన ప్రభుత్వ పని తీరును, గత పాలకుల నిర్వాహకం పంప్లమెట్ల రూపంలో ప్రచారం చేయాలన్నారు. మూసి పునర్జీవన పనులు ప్రారంభం కాకముందే అవినీతి జరిగిందని అనడంలో సిగ్గు ఉండాలన్నారు. వరంగల్ పర్యటనలో ముఖ్యమంత్రి నోటి వెంట వరంగల్ నగరానికి ఊహించలేని వరాలు రానున్నాయన్నారు. అభివృద్ధి పనులు మేం చేస్తూ వెళ్తున్న క్రమంలో బిజెపి, బీఆర్ఎస్ మాదంటే మాదని కొట్టుకు చస్తున్నాయన్నారు. అప్పుల రాష్ట్రం రోజు రోజు సక్కపెడుతూ అన్ని జిల్లాలను సమదృష్టిలో అభివృద్ధి ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా దిగజారుడు మాటలు దిగజారే రాజకీయ ప్రవర్తనని మార్చుకుని ప్రతి పక్షాలు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. రాజకీయ పరంగా అభివృద్ధి పరం గా , అభివృద్ధి పరంగా పశ్చిమ నియోజకవర్గానికి అన్ని నేనే అని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.



# భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

### ఎస్సి, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

### అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

### జిల్లా కలెక్టర్, ఎస్పిల పనితీరు భేష్

### చైర్మన్ కితాబు



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 19 (మేజర్ న్యూస్): ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అధ్యక్షతన ఎస్పి శబరిష్, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, రేణిగుంట్ల ప్రవీణ్ లతో కలిసి ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శభరిష్ పుష్ప గుచ్చలు ఇచ్చి ఘన స్వాగతం పలికినారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ కార్యాలయంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, ఎస్పీ లకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పి శబరిష్ చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ వారిని అభినందించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, ఆర్డిఓ కె. సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ, బిసి సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్, రవిందర్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా అధికారులు, తాహసిల్దార్లు, ఎంపిడిఓ లు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ క్యాంపెయిన్ పై అవగాహన సదస్సు



తాడ్వాయి అక్టోబర్ 19మేజర్ న్యూస్ సూర్య: డెటాల్ బనేగా స్వస్త్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా గ్రామాలయ కార్వెడ్ సంస్థల ఆధ్వర్యంలో తాడ్వాయి మండలంలోని సెకండరీ పాఠశాలలోని విద్యార్థులకు కార్వెడ్ సంస్థ ప్రతినిధి ఎండి షఫీ అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసి చేతి శుభ్రత గురించి వివరించి చేతులు ఎప్పుడెప్పుడు కడిగాలి,కడిగే విధానం తెలిపి విద్యార్థులందరికీ ఉచితంగా డెట్టాల్ సబ్బులను ఎం ఇ ఓ కేశవ రావు చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ కేశవరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,కార్వెడ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వహించ వద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్కు చెందిన పోలీస్ సిబ్బంది, హోంగార్డ్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగులు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హస్పటల్స్, శరత్ మాక్స్ విజన్ ఐ హస్పటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్ట్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, పల్మనాలనీ, మెడికల్ గ్యాస్ట్రో, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవసరమైన సిబ్బంది డాక్టర్ల సూచహన మేరకు షూగర్, ఈసిజీ, 2డి ఎకో, సిఎఫ్టి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బంది ఎలాంటి వ్యాధులతో భాధ పడుతున్నారు, వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టు కోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు ఉన్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతో పాటు దైనందిక ఆహారపు అలవాట్లలో మార్పు అవసరమని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటే శాంతి భద్రతలు పరి రక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించ గలమన్నారు. సిబ్బంది ఆరోగ్యాలను పరి రక్షించాల్సిన బాధ్యత తనపై ఉందని , ఈ వైద్య శిబిరంలో సహకరించిన మెడికవర్, మాక్సీ విజన్ హస్పటల్స్ యాజమా న్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. సమావేశంలో వెస్ట్జోన్ డిసిపి రవీందర్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్తో పాటు ఎసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ నగరంగా వరంగల్ ని తీర్చిదిద్దుతాం

**తడి చెత్తను ఎరువుగా మార్చడం పై ప్రజలకు అవగాహన అవసరం**

**వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి**

**ఘన వ్యర్థాల నిర్వహణ ఎక్స్ పో ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్**

**సాంకేతిక సహకారం అందజేయడానికి 10 స్టాళ్ళ ఏర్పాటు**

హన్మకొండ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: తడి చెత్తను ఎరువుగా



మార్చడం పై అవగాహన అవసరం అని వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం వారం వరంగల్ వెంకటేశ్వర గార్డెన్ లో బల్దియా ఆధ్వర్యం లో ఆస్కి( అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) సహకారంతో ఏర్పాటు చేసిన బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే, మేయర్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఏర్పాటు చేసిన సాంకేతికత అవగాహన స్టాళ్ల ను ప్రారంభించారు . అనంతరం ఆయా కంపెనీ లు రూపొందించిన, యంత్రాల ద్వారా ప్రదర్శించిన సాంకేతిక పద్ధతులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించడంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలో నగర ప్రజలు అవగాహన కల్పించుకొని స్వచ్ఛ వరంగల్ గా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా ఆసుపత్రులు, హోటల్లో, అపార్ట్మెంట్ లలో ప్రతిరోజు వెలుపడే బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను యంత్రాల ద్వారా ఎరువుగా, బయోగ్యాస్ , విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను ఈ ఎక్స్పోలో తెలుసుకొని వాటిని వినియోగించుకోని ఆర్థిక లాభాలు పొందాలని కోరారు.

**గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిన విధంగా వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరం పచ్చ నగరంగా తీర్చిదిద్దంలో భాగంగా ఈరోజు బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి సహకారంతో తడి చెత్తను ఎరువుగా మార్చడం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు నగరం నుండి వెలువడే 230 టన్నుల బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలు, ఇంటింటి నుండి వెలుపడే తడి చెత్తను కంపోస్ట్ చేసి యంత్రాల ద్వారా ఎరువుగా మార్చే ప్రక్రియను దేశంలోని వివిధ ప్రముఖ కంపెనీలు నిర్వహించిన ప్రద ర్శ న పైఆసుపత్రులు, హోటల్లో, అపార్ట్మెంట్ ల యజమానులు అవగాహన కల్పించుకొవాలన్నారు.

**జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వివిధ కంపెనీల ద్వారా తడి చెత్తను కంపోస్ట్ ప్రక్రియపై యంత్రాల ద్వారా వివరించడం జరిగిందని, అందులో అత్యున్నతమైన యంత్రాలను కొనుగోలు చేసి



అమలు చేయడం జరుగుతుందన్నారు.బల్క్ ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ సక్రమంగా అమలు చేసి పర్యావరానికి సమాజానికి మేలు చేసే ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు.గృహాల్లో బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను అక్కడే ఎరువుగా మార్చుకునే పద్ధతి పై వప్రా కంపోస్టింగ్ కంపెనీ ప్రతినిధులు రూపొందించిన యంత్రం ద్వారా మెన్యూర్ (ఎరువు) మార్చుకునే విధానాన్ని ఆచరణాత్మకంగా వివరించారు. ఈ సందర్భం గా వివిధ కంపెనీ లకు చెందిన ప్రతినిధులు బల్క్ ఆర్గానిక్ వ్యర్థాల ను ఎరువు గా మార్చే క్రమం లో వారు రూపొందించిన విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, మానస రాంప్రసాద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, బయలజిస్ట్ మాధవరెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఏం హెచ్ ఓ డా రాజేష్, అస్కీ ప్రతినిధులు రాజ్ మోహన్, అవినాష్ ప్రతిభ, పలు కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్19,మేజర్ న్యూస్(సూర్య):పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాలను (హాస్టల్) ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహం లోని డైనింగ్ హాల్, కిచెన్, స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు, టైం టేబుల్ ప్రకారం స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు.విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని విద్యార్థుల యొక్క హెల్త్ వివరాలను రూపొందించాలన్నారు, విద్యార్థులతో స్వయంగా మాట్లాడుతూ స్టడీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్**

**డిసెంబర్ 9 లోగో పూర్తిగా రుణమాఫీ**

**ప్రతి ఒక్కరు నియోజకవర్గ అభివృద్ధి కొరకు కృషి చేయాలి**

జఫర్ గడ్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల డబ్బులను రుణమాఫీ చేయడం జరిగిందని, డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టినరోజు లోపు రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ సీజన్ నుండే సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మడం ద్వారా మద్దతు ధరతో పాటు బోనస్ రెండు రోజులలో రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎలాంటి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఆర్డిఓ వెంకన్న, పిడి వసంత, డీఎస్ఓ స్రవంతి, మాజీ జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సుదర్శన్, వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి, తాసిల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు ఐకెపి సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు



# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి




## ప్రతి నెల క్రమం తప్పకుండా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి

## ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ పేరుతో కాలయాపన చేయొద్దు

## భూమి కొనుగోలు పథకంలో ఇచ్చిన భూముల్లో బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి

## ఎస్సి, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

## రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :ఎస్సి, ఎస్టీల సమస్యల తక్షణ పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేలతో కలిసి ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, సర్వీస్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో ఎస్సి, ఎస్టీల సమస్యల సమస్యలపై కూలంకషంగా చర్చించామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పి యువకులున్నారని అన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కారానికి కలెక్టర్, ఎస్పీ వారం రోజుల్లో క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. వారం రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరించి నివేదిక అందజేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అలసత్వం వహించే అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భారత రాజ్యాంగంలో ఇచ్చిన హక్కులను అనుభవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అందరు సమానమేనని వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతినెల, మూడు నెలలకు ఒకసారి తప్పక జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల



దినోత్సవం నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహణపై కార్యాచరణ తయారు చేయాలని, దినోత్సవ సమాచారం కమిషన్ కు పంపాలని తాను, కమిషన్ సభ్యులు తప్పక పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొంటామని తెలిపారు. దినోత్సవ నిర్వహణపై ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, ఎస్సి, ఎస్టీల హక్కుల పై , చట్టాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీలపై ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా కొన్ని చోట్ల దాడులు జరుగుతున్నాయని సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి అవుతుందని సూచించారు. కమిషన్ అన్ని జిల్లాల్లో పర్యటించి చట్టంలో అందరూ సమానమేననే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఎస్సిల ఇండ్లు కూల్చారని బాధితులు తెలుపగా నివేదికలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి లో సమస్యలు. పరిష్కారం. కాకపోతే కమిషన్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోని అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూమి సమస్యలున్న మండలాల్లో గ్రామసభలు నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి విచారణ అవసరం లేకుండా తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. ప్రతి నెలా ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటి సమావేశాలు నిర్వహించాని, ఎస్సి, ఎస్టీ లకు మంజూరైన యూనిట్లకు సబ్సిడీ నిధులు మంజూరు కృషి చేయాలని సూచించారు. పెండింగ్ వివరాలు కమిషన్ కు ఇస్తే మంజూరుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. ఎస్సి, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఆ అవాసాలకు వినియోగించాలని, పక్కదారి పట్టిస్తే అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు అన్ని శాఖల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, మంచినీటి సరఫరా, ఉపాధికల్పన, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటు, వ్యవసాయం, భూ కొనుగోలు పథకం తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులను అడిగితెలుసుకున్నారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ. ఉప సంచాలకుల కార్యాలయం ఏర్పాటు కు ప్రతిపాదనలు అందచేయాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు₹. పక్కాగా ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళిక తయారు చేస్తామని అన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ఎస్సి, ఎస్టీ ల హక్కులు, చట్టం గురించి వివరించే విధంగా, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేందుకు వారం రోజులు ముందుగానే సమాచారం ఇస్తామని తెలిపారు. ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని కానీ ఇక నుండి వర్గాల ప్రజలకు కార్యక్రమాలు నిర్వహణ, చట్టంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే డిస్ట్రిక్ట్ కమిటీ సమావేశం సమాచారం కమిషన్ చైర్మన్ కు వారం ముందుగానే అందిస్తామని తెలిపారు. జిలాల్లో భూములకు సంబంధించి 17 కేసులు పెండింగ్ ఉన్నాయని వారంలోపరిష్కరించి నివేదిక ఇస్తామని తెలిపారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ డిడి పోస్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులురాంబాబు నాయక్, కుసురం నీలాదేవి, రేణికుంట ప్రవీణ్, జిల్లా అటవీశాఖ అధికారి వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ విధులు ఒకవైపు.. రోడ్డు మరమ్మతులు మరోవైపు

## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గుంతలు పూడ్చివేత

## రహదారిపై రాకపోకల్లో జరిగిన ఎన్నో ప్రమాదాలు

## తాత్కాలిక పరిష్కారం కోసం ట్రాఫిక్ పోలీసుల ప్రయత్నం

## వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ

వరంగల్ క్రైమ్ అక్టోబర్ 19 సూర్య న్యూస్: వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా ఇటీవల వర్షా కాలంలో ఎందరో ద్విచక్ర వాహనా దారులు కుటుంబ సమేతంగా పడిపో యిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వర్షాలు లేకపోయినా ట్రాఫిక్ అధికంగా ఉన్న సమయాల్లో ద్విచక్ర వాహనాలు ఆటోలకు ప్రయాణాల్లో ఆటంకం కలుగుతూనే ఉంది. నిత్యం అండ రైల్వే గేట్ ప్రాంతం ద్వారా ఎందరో ప్రజా ప్రతినిధులు ఎందరో అధికారులు కార్పొరేషన్ అధికారులు రాకపోకలు కొనసాగిస్తూనే ఉంటారు. ప్రయాణ కొనసాగిస్తూ కాలం వెల్లదీసారే తప్ప గుంతల మరమ్మ చేయలేక పోయారు. స్థానిక వ్యాపారవేత్తలు ప్రజలు గుంతల విషయంలో ఎన్ని ముందస్తు చర్యలు తీసుకున్న ప్రయోజనం పూర్తిగా లేకుండా పోయింది. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను గమనించిన వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ చొరవ తీసుకొని కాంక్రీట్ తో పూడ్చి తాత్కాలిక ఉపశమనం కల్పించారు. మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు







పట్టించుకోని రోడ్డు గుంతలను ట్రాఫిక్ పోలీసులు చొరవ తీసుకొని పరిష్కారం చూపడం స్థానిక ప్రజలు వ్యాపారవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ విధులతో పాటు సామాజిక బాధ్యతను చేపట్టిన ట్రాఫిక్ పోలీసుల పనితీరు ఎంతైనా అభినందనీయమే.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే

# ప్రజా ప్రభుత్వ ధ్యేయం



### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి అక్టోబర్ 19(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని అందులో భాగంగానే మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా చెరువులలో ప్రభుత్వం ఉచితంగా చేపలను పంపిణీ చేస్తుందన్నారు ఈ చేపల పంపిణీ వలన మత్స్యకారుల యొక్క జీవన భృతి పెరిగి వారు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు రాష్ట్రంలో అన్ని కులాల వారికి సముచితముగా ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి లబ్ధిదారులందరికీ చేరేలా కృషి చేస్తున్నారన్నారు మండలంలోని 83 చెరువులలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 15 లక్షల 26 వేల చేప పిల్లలు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలని వారు కోరారు ఆమె వెంట మత్స్య శాఖ అధికారులతో పాటు తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి నాయకులు కృష్ణారెడ్డి మాచర్ల ప్రభాకర్ పెండ్లి మహేందర్ రెడ్డి రెంటాల గోవర్ధన్ రెడ్డి ముద్రబోయిన వెంకటేశ్వర్లు కాంచనపల్లి వనజారాణి ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉల్లెంగుల యాదగిరి సుదర్శన్ రెడ్డి కాజా మియా మంద యాకూబ్ రెడ్డి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు




### గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ క్యాంపెయిన్ పై అవగాహన సదస్సు

తాడ్వాయి అక్టోబర్ 19మేజర్ న్యూస్ సూర్య: డెటాల్ బనేగా స్వస్త్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా గ్రామాలయ కార్వెడ్ సంస్థల ఆధ్వర్యంలో తాడ్వాయి మండలంలోని సెకండరీ పాఠశాలలోని విద్యార్థులకు కార్వెడ్ సంస్థ ప్రతినిధి ఎండి షఫీ అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసి చేతి శుభ్రత గురించి వివరించి చేతులు ఎప్పుడెప్పుడు కడిగాలి,కడిగే విధానం తెలిపి విద్యార్థులందరికీ ఉచితంగా డెట్టాల్ సబ్బులను ఎం ఇ ఓ కేశవ రావు చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ కేశవరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,కార్వెడ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్షలు



మంగపేట, అక్టోబర్ 19, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్షలు నిర్వహించినట్టు డాక్టర్ యమున తెలిపారు. వారం రోజులకు మించి దగ్గు మరియు తెమడ ఉన్నవారికి క్షయ వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలను నిర్వహించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ అక్టోబర్19 న్యూస్ (సూర్య) నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం గీసుగొండ మండలం కోనాయమాకుల లోని రైతు వేదికలో 43 మంది లబ్ధిదారులకు 43లక్షల 4988 వేల విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను,43మంది లబ్ధిదారులకు 14 లక్షల 11వేల రూ విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సహాయం 1183 మందికి 11 కోట్ల 84 లక్షల 37వేల 228 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 755 మంది లబ్ధిదారులకు 2కోట్ల 35 లక్షల 07 వేల 500 రూపాయలను,ఎల్ఓసి పథకం ద్వారా 57 మందికి 1 కోటి 04 లక్షల 45 వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని పిలుపునిచ్చారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, తాహసిల్దార్ రియాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమరా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,నాయకులు దౌడు భారత్, ప్రవీణ్ , నరేందర్ తదితరులు పాల్గొన్నారు.






# రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే సన్న ధాన్యానికి బోనస్

### రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ అక్టోబర్ 19 మేజర్ న్యూస్(సూర్య): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించామని,కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం గీసుగొండ మండలం ఊకల్ గ్రామంలో ది ఊకల్ రైతు సేవా సహకార సంఘం లి. ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలకు రూ 500 ల బోనస్ ను ప్రకటించిదన్నారు.కనీస మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు.ఏ గ్రేడ్కు రూ.2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమాల్లో ఊకల్ సొసైటీ ఛైర్మెన్ బొమ్మల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కమిటీల నియామకాల్లో పారదర్శకత పాటించాలి

హసన్పర్తి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): భారత రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు శనివారం భారత రాష్ట్ర సమితి హసన్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ నియామకాల్లో పారదర్శకత పాటించాలని హసన్పర్తి ఎంపీడీవో కు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి హసన్పర్తి మండల అధ్యక్షులు బండి రజని కుమార్ మాట్లాడుతూ.. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల నియామకాల కోసం జీవో నెంబర్ 33 ప్రకారం ప్రతి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా అర్హులైన అందరికీ పార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీల నియామకాలు చేపట్టాలన్నారు. ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, సీనియర్ నాయకులు కందుకూరి చంద్రమోహన్ , చాతల్ల వేణుగోపాల్, నద్దునూరి నాగరాజ్ జెట్టి రాజేందర్, సీతంపేట మాజీ సర్పంచ్ శరత్, భగవాన్ రెడ్డి, కొయ్యడ గోపి, ఇల్లందుల గణేష్, మూల దేవేందర్, బిల్లా రఘు, రాజేష్, వెలిసోజ్ రవి, ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలో

## సభ్యత్వ నమోదు కార్యక్రమం



పర్వతగిరి (అక్టోబర్ 19 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జాతుతో శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మరియు జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్  బాబురావు రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు వినోద్ కుమార్ రామన్న  తొర్రి లక్ష్మణ్ జాటోతు రవి వెంకటేష్ గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల కమిటీ ఎన్నిక

### గౌరవాధ్యక్షులుగా తిప్పని చేరాలు

### అధ్యక్షులుగా గొడిశాల వికాస్ గౌడ్

### ప్రధాన కార్యదర్శిగా బాదావత్ నిట్టు






చెన్నారావుపేట అక్టోబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): పంచాయతీ కార్యదర్శుల సంఘం చెన్నారావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన మండల కమిటీ ఎన్నికలను నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా అక్కల్ చెడ గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు, అధ్యక్షులుగా కాల్ నాయక్ తండా కార్యదర్శి గోడిశాల వికాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పత్తి నాయక్ తండా కార్యదర్శి  బాదావత్ నిట్టు, ఉపాధ్యక్షులుగా శంకరం తండా పంచాయతీ కార్యదర్శి గడ్డ ప్రమీల, కోశాధికారిగా పాపయ్యపేట కార్యదర్శి కత్తెరపల్లి రాజు, కార్యవర్గ సభ్యులుగా రంజిత్ కుమార్, రాజ్ కుమార్, శ్యాం ప్రసాద్, శ్యామ్, ఉష, స్వరాజ్యం, అనిత, జ్యోతి, మమత, శ్రీనాథ్, నరసింహ రాములు, వీరన్న, కృష్ణంరాజు, మహేష్, అవినాష్, రవిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## హసన్పర్తి లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



హసన్పర్తి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ 66వ డివిజన్ అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో శనివారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, తెలంగాణలో బీజేపీని బలోపేతం చేయడమే మన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుపెల్లి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమార్ స్వామి, రైల్వే బోర్డ్ మెంబర్ దాసరి రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు,ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకులు  లావణ్య గౌడ్, గుడిశాల లలిత,కిసాన్ మోర్చా నాయకులు పెద్దమ్మ నరేష్, సీనియర్ నాయకులు దాది మధుసూదన్,గంట సత్యం, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ  సుమన్, బూత్ అధ్యక్షులు కందుకూరి శ్రీకాంత్,  కార్యదర్శి ఇమ్మడి కరుణాకర్, వెలిగేటి తిరుపతిరెడ్డి, కుక్కల జ్ఞానేశ్వర్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంబర్కర్ సాయి, నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలకై డ్వాక్రా గ్రూపుల్లో లొల్లి





## విభజించి పాలిస్తున్న అధికారులు ఎవరు...?

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్(సూర్య): ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకముందే డ్వాక్రా గ్రూపుల మధ్య పోటీ పెరుగుతుంది. దీనికి సహకరిస్తున్న అధికారులు ఎవరని చర్చ గ్రామాలలో జరుగుతుంది. రైతులు దలార్ల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో (ఐకెపి) మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అదే విధంగా సహకార సంఘం (సొసైటీ బ్యాంకు) ఆధ్వర్యంలో కూడా కొన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. అయితే గత కొద్ది రోజుల నుంచి మహబూబాబాద్ మండల లోని కొన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ సంవత్సరం మాకే వచ్చే విధంగా కొంతమంది మహిళా సంఘాల సభ్యులు సంబంధిత శాఖ అధికారుల ద్వారా సంఘాల మధ్య ఘర్షణలకు పాల్పడుతున్నారని గ్రామాలలో చర్చ జరుగుతుంది. కారణం అధికారులు. కొంతమంది మహిళ సంఘం సభ్యులు రైతుల ద్వారా కొనుగోలు చేసిన దాన్యంలో వాటాలు ఎక్కువ ఇచ్చిన వారికే మళ్లీ అవకాశం కల్పియాలని లక్ష్యంతో కొంతమంది అధికారులు పనిచేయడం జరుగుతుందని ఇప్పటికే సంఘాలలో సభ్యులు ఆరోపిస్తున్నారు. గత కొద్దిరోజుల క్రితం ఓ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలు దాన్యం కొనుగోలు కేంద్రం బాధ్యతలు తీసుకున్న సభ్యులకి మళ్ళీ ఇవ్వాలని ఆలోచనతో అధికారులు తీర్మానాల పేరుతోసభ్యులలో ఘర్షణలు సృష్టిస్తున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే ప్రతి సంవత్సరం కొనుగోలు కేంద్రం బాధ్యతలు తీసుకున్న సభ్యులు అధికారులకు ఎక్కువ వాటా ఇస్తే మళ్లీ వచ్చే సంవత్సరం వారికి అవకాశం ఉండే విధంగా ఇలాంటి విధానాలకు పాల్పడుతున్నారని అంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక గ్రామాలలో అనేక సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలు తీసుకున్న సభ్యులనే కొనసాగిస్తున్నారని. ఒకవేళ కొన్ని కారణాల చేత వేరే సంఘ సభ్యులకు ధాన్యం కొనుగోలు కేంద్రం బాధ్యత ఇస్తే అది మరో సంవత్సరం పాత వారికే దక్కే విధంగా కొంతమంది అధికారులు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఓ గ్రామంలో దాన్యం కొనుగోలు మాకే దక్కాలని మహిళా సంఘాల మధ్య ఘర్షణలు కూడా జరిగిన సందర్భాలు ఉన్నాయన్నారు. రైతు ఎండనక వాననక కష్టపడి ధాన్యం పండిస్తే కొనుగోలు కేంద్రాలలో కాంటాలు. తేమ. రకరకాల పేరుతో మోసాలకు పాల్పడుతూ లాభాలు పొందుతున్నారని రైతులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసిన అవేమి పట్టనట్టుగా కొన్ని గ్రామాలలో మహిళా సంఘాల సభ్యులు. అధికారులతో కుమ్మక్కై మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారికి ఈ సంవత్సరం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఇవ్వొద్దని రైతులు కోరుతున్నారు...

**అధికారులకు వాటాలిచ్చిన వారికి కొనుగోలు కేంద్రాలు...?**

గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు లాభం జరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తే కొంతమంది అధికారులు మహిళా సంఘాలు సభ్యుల ద్వారా రైతులను మోసాలకు పాల్పడుతున్నారని రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఎక్కువ వాటాలు ఇచ్చిన మహిళా సంఘాలకే అధికారులు కొనుగోలు కేంద్రాలను ఇస్తున్నారని ఆరోపణలు ఇప్పటికే గ్రామాలలో చర్చ జరుగుతుంది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకముందే ఈసారి మాకే కొనుగోలు కేంద్రాలు ఇవ్వాలని అధికారులపై మహిళా సంఘాల ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సంఘాల సభ్యులే చర్చించుకుంటున్నారు...

**ఎలాంటి సమస్య లేకుండానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం-ఏపిఎం తిలక్...**

గ్రామాలలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఈ సంవత్సరం ప్రారంభించడం జరుగుతుందని మండల సమైక్య అధికారి తిలక్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల బాధ్యత తీసుకుంటామని డ్వాక్రా సంఘాల సభ్యులు ఎవరు ముందుకొచ్చిన వారికి ఇవ్వడం జరుగుతుంది.

# ఎంపీ యుపీఎస్ రంగాపురం పాఠశాలకు కుర్చీల బహుకరణ

### పలువురికి మార్గదర్శకులు విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్



కేసముద్రం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రబోయిన వెంకటేశ్వర్లు పలువురికి మార్గదర్శకుడని ఎంపీ యుపీఎస్ రంగాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ అన్నారు. రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన హిందీ స్కూల్ అసిస్టెంట్ ఎర్రబోయిన వెంకటేశ్వర్లు శనివారం పాఠశాలకు రూ. 9 వేల విలువైన కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ.. విధులు నిర్వహించిన పాఠశాలకు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఈ విధంగా సేవ చేయడం అభినందనీయం అన్నారు. నిరుపేద ,బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాల కల్పిస్తుందని, గ్రామంలో ఉన్న ప్రతి తల్లిదండ్రులు విధిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని పాఠశాల హెచ్ఎం గోపాల శ్రీధర్ తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..తాను పనిచేసి రిటైర్మెంట్ పొందిన పాఠశాలకు సేవ చేసే అవకాశం రావడం తన అదృష్టమని, భవిష్యత్తులో పాఠశాలలో నిర్వహించే ఎలాంటి కార్యక్రమంలోనైనా భాగస్వామి అవుతానని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లు ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ ,సరిత ,రవి, రమేష్, కృష్ణమూర్తి , షాహిదా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసుల పంపిణీ



మరిపెడ,అక్టోబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఒకటి,రెండు,మూడవ తరగతి విద్యార్థులకు సీతారాంపురం కాంగ్రెస్ నాయకుల సౌజన్యంతో ఉచితంగా ప్లేట్లు,గ్లాసులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనస్సుతో విద్యార్థులకు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం వాస్తవ్యులు షేక్ అఫ్జల్,షేక్ తాజుద్దీన్,గంగయ్య,డాక్టర్ ముత్యం. రాకేష్,లింగయ్య, బల్లెం రవి,యాకూబ్ పాషా,సర్వర్,శ్రీను,మల్సూర్, వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్,వెంకటేశ్వర రావు,సందీప్,కవిత,ఆదిలక్ష్మి,సారిక విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయాలి



## - డా.గుగులోత్ రవి నాయక్

మరిపెడ,అక్టోబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయాలని స్థానిక పిహెచ్సి వైద్యాధికారి డా.గుగులోత్ రవి నాయక్అన్నారు. శనివారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గిరిపురం గ్రామంలో జరుగుతున్న సమగ్ర వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని( యూనివర్సల్ ఇమ్యూనైజేషన్స్ సెషన్ ) వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి సందర్శించారు. వాక్సిన్ కారియర్,వాక్సిన్ కండిషన్ పరిశీలించారు. అదేవిదంగా వాక్సిన్ డ్యూ లిస్ట్ వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుండి 16 సంవత్సరాల వరకు పిల్లలకు మరియు ప్రతి గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా ఈ వాక్సిన్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో మరియు ప్రతి శనివారం ప్రణాళిక ప్రకారం వివిధ గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపెర్వైజర్ లక్ష్మి కుమారి,ఏఎన్ఎంలు నర్సుబాయి, నాగమణి,ఆశ ఆరోగ్య కార్యకర్త కవిత తదితరులు పాల్గొన్నారు

## చెరువు కుంట కాదు
## వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి
## చినుకు పడితే చిత్తడే






తొర్రూర్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ పట్టణ కేంద్రం లోని డి సి సి బ్యాంక్ ముందర వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై చినుకు పడితే టు వీలర్స్ ఖాని బాటశారుల కానీ రోడ్ మీద వెళ్లాలంటే కత్తి మీద సామె. బస్సు లారీ లు ఎన్నో వెళ్లే రహదారి.ఎన్నో రోజుల నుండి ఈ ఇబ్బంది ఉన్న ఈ సమస్య ను పరిష్కారం నాయకులు అధికారులు చేయలేక పోతున్నారు. ఇప్పుడు ఇన్ని రోజులు డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడం ఇప్పుడు డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయి లో చేయక పోవడం వల్ల పరిస్థితి ఇలానే ఉంది ఇప్పటికైనా నాయకులు అధికారులు శాశ్వత పరిష్కారం చేయగలరని ప్రజలు కోరుతున్నారు.

## నిరుపేద పద్మ బ్రాహ్మణ కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించాలి

### పద్మ బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు మలిపెద్ది కృష్ణశాస్త్రి




శాయంపేట, అక్టోబర్19,(సూర్య న్యూస్ ) నిరుపేద పద్మ బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించాలని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మలిపెద్ది కృష్ణశాస్త్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాయంపేట గ్రామానికి చెందిన ఆ సంఘం కోశాధికారి మార్త వేణుగోపాల్ సతీమణి జ్యోతి డెంగ్యూ బారిన పడి చికిత్స చేసుకొని కోలుకోగా, శనివారం భారతి చారిటబుల్ ట్రస్ట్, పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం పాలకవర్గం సందర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమెకు నగదు ఆర్థిక సహాయం, పండ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మ బ్రాహ్మణులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. నిరుపేద పద్మ బ్రాహ్మణులను ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, సంఘం సభ్యులు మార్త రాజకుమార్, పల్నాటి జలంధర్, చిందం కరుణాకర్, మామిడి సురేష్, శివ సాయి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ






### -హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు
### - పేద విద్యార్థుల పట్ల ఔదార్యాన్ని చూపిన ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు

**బయ్యారం అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** తెలుగు సమితి అఫ్ నేబ్రాస్ మరియు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో బయ్యారం మండలం గురుమళ్లే ప్రభుత్వ పాఠశాలలో ఆదివాసీ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ చేశారు.అనంతరం ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారం ఈ టీషర్ట్ లు వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ ఏకరూప టి షర్ట్స్ అందివ్వడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు బి. సక్రు, బి. రాంజీ, ఎండి గౌస్ పాషా, పంచాయతీ సెక్రెటరీ బి. రవి,తల్లిదండ్రులు బొజ్జా భద్రయ్య, గుండు నాగరాజు, నూకల గోపి, తోలెం రామన్న, జీవన్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ





### -పలు గ్రామాల్లో పంటల పరిశీలన
### -వ్యవసాయ శాఖ ఏ డి ఏ విజయ్ చంద్ర,ఏఓ పి.వాహిని

దంతాలపల్లిఅక్టోబర్19(సూర్యమేజర్ న్యూస్) మండలానికి ఏ డి ఏ ( అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) మరిపెడ డివిజన్ విజయ్ చంద్ర రావడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా వారు దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు ( సన్ ఫ్లవర్ మినీ కిట్స్) పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద ఎన్ ఎఫ్ యస్ ఎమ్ ద్వారాపొద్దు తిరుగుడు విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని,నీటి లభ్యత ఉన్న రైతులు ఈ పంట పండించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా గున్నేపల్లి,కుమ్మరికుంట్ల మరియు వేములపల్లి గ్రామ శివారులలోని వరి మరియు పత్తి పంటలను సందర్శించడం జరిగింది.వరి పంటలో ప్రస్తుతం అధికంగా వస్తున్న బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్ నివారణ చర్యల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం జరిగింది.
వరి ప్రస్తుతం గింజలు ఏర్పడి పాలు పోసుకునే దశలో ఉన్నందున బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్ నివారణకై (స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ ం టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్)వాలిడామైసిన్ వంటి మందులను పిచికారి చేసుకోవాలని వారు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.వాహిని గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు గుమ్మడవెల్లి పర్శయ్య,వేల్పుల మల్లయ్య,కిషన్ నాయక్, దుబ్బాకుల వెంకన్న దుబ్బాక అవిలయ్య, సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవ వేడుకలు



పరకాల రూరల్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్: పరకాల మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి గుడి వద్ద పరకాల మండలం కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మార్క రామన్న గౌడ్ అధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కేజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు బుర్ర రాజమౌళి గౌడ్ ,సీతారాంపురం సొసైటీ అధ్యక్షులు పోశాల బిక్షపతిగౌడ్,ప్రదాన కార్యదర్శి గుణిగంటి రవి గౌడ్,ఉపాధ్యక్షులు ఇల్లి రమేష్ గౌడ్,కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్ ,సామాజిక మిడియ పులి రాజు గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



గూడూరు అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన నిరుపేద బద్రి నరసయ్య శనివారం అనారోగ్యంతో మరణించడంతో గ్రామ పెద్దలు ఆయన దహన సంస్కారాల కోసం 10000 రూపాయలు అందజేశారు వారి కుటుంబానికి అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు కుందూరు శోభన్ రెడ్డి,చిన్నాయేల్లాపూర్ ఎంపీటీసీ బోడ కవిత భాస్కర్,గ్రామ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు సూర్యనారాయణ,ఘౌటిరెడ్డి రాఘవ రెడ్డి,కట్ల వెంకట్ రెడ్డి, ఎర్రబోతుల యాదగిరి, మడిపెల్లి రాజు,గంధం సుదర్శన్ రెడ్డి,నానబాల సాయిలు, బొడ్డు సంతోష్, గుగులోత్ చక్రు,గుగులోత్ మంగీలాల్, మల్యాల సూరయ్య,జరుపుల బిక్కు,జరుపుల నర్సింహా,తొగరి రామారావు,నానబాల కుమారస్వామి (లింగయ్య),అల్వాల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రతినెల జరపాలి

**-అన్ని శాఖల అధికారులు పాల్గొనేలా చూడాలి**

**-దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించాలి**

**-అంటరానితనం మూఢనమ్మకాలపై కళాజాత ప్రోగ్రాములు నిర్వహించాలి**

**-ఏబిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్**



కమలాపూర్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య :- సమాజంలో నేటికీ పెట్రేగిపోతున్న కుల వివక్షతను, దళితులపై జరుగుతున్న దాడులను నిర్మూలించి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జస్టిస్ పున్నయ్య కమిషన్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా ప్రతి నెల 30 వ తేదీన మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవాన్ని జరపాలని ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ లు కోరారు. ఈ మేరకు శనివారం దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కమలాపూర్ ఎమ్మార్వో సురేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల జరపాల్సిన పౌర హక్కుల దినోత్సవం ను జరపకపోవడం వలన దళితులకు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పై అవగాహన లేకుండా పోతుందని ఇక నుండి అయిన పౌర హక్కుల దినోత్సవాలను ప్రతి నెల జరపాలని ఈ కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని, కుల వివక్షతను నిర్మూలించడానికి కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశాలలో కుల వివక్షత, అంటరానితనం, దళితులపై రోజు రోజుకు జరుగుతున్న దాడులు, భూమి సమస్యలు చర్చకు వచ్చి పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మోరే ఐలయ్య, పోలేపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ-అధికారులు పొలంబాట



తొర్రూర్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మండలం లోని ఖానాపురం గ్రామంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని తొర్రూరు కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు 19 10 24 శనివారం డివిజనల్ ఇంజనీర్ జి మధుసూదన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్ర్యమంలో డి ఈ పొలాల్లో ఉన్న అగ్రికల్చర్ ట్రాన్స్ఫార్మర్ల వద్దకు వెళ్లి వద్దకు వెళ్లి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులు తమకు మిడిల్ పోల్స్ కావాలని కోరగా వీలైనంత త్వరగా ఆ పనుల్ని చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ విద్యుత్ కు సంబంధించి ఏ సమస్యనైనా తమకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ వర్షాకాలంలో రైతులు వ్యవసాయ సర్వీసుల వద్ద మోటర్లు ఆన్ ఆఫ్ చేసుకునేటప్పుడు పైన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్ వద్ద ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే స్థానిక సిబ్బందికి తెలియజేయాలన్నారు. అంతేకానీ వాటిని స్వయంగా సరి చేసుకోవటానికి ప్రయత్నించి విద్యుత్ ప్రమాదాల బారిన పడకూడదని రైతులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రతి వ్యవసాయ విద్యుత్ సర్వీసు కు కెపాసిటర్ బిగించుకోవడం వల్ల కలిగే లాభాలు ప్రత్యక్షంగా రైతులకు చూపించారు. కావున రైతులందరూ తప్పనిసరిగా కెపాసిటర్లను బిగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చలపతిరావు, తొర్రూరు సబ్ ఇంజనీర్ సుధాకర్, స్థానిక సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.అలాగే తొర్రూరు మండలం లోని గుడి బండ తండా గ్రామంలో పర్యటించి విద్యుత్ కనెక్షన్ లేని వినియోగదారులు అందరూ 938 రూపాయలు చెల్లించి తమ సర్వీసును క్రమబద్ధీకరించుకుని గృహ జ్యోతి పథకంలో నమోదు చేసుకోవాలని కోరారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ యాదగిరి



కేసముద్రం,అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి శనివారం మండలంలోని ఇంటికన్నె జడ్పీ హైస్కూల్, ఇంటికన్నె,చంద్రుతండ ముత్యాలమ్మ తండ, బ్రహ్మంగారి తండ, ప్రాథమిక పాఠశాలలతో పాటు యుపీఎస్ వెంకటగిరి ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి ఆయా పాఠశాలల లోని వివిధ రికార్డులను పరిశీలించడం తో పాటు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.అనంతరం ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు.

# 317 జీవో రద్దు చేయాలి



**పెండింగ్ డిఎలను దీపావళి ముందే విడుదల చేయాలి**

**ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యాకూబ్ పాషా**

పరకాల రూరల్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్: ఈ నెల 23 వ తేదిన జరుగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో పెండింగ్ లో ఉన్న డి ఏ లు విడుదల చేయాలని 317 జీ వో ను రద్దు చేయాలనీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ యు.ఎఫ్.ఏ యాకుబ్ పాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.317 జీ వో వలన ఎంతో మంది ఉద్యోగుల జీవితాలు చిన్న భిన్నం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతిగా ఉండాలన్నారు. అదే విధంగా పి ఆర్ సి కూడ తక్షణమే ఇవ్వాలని అన్నారు.దీపావళికి ముందే ఉద్యోగులకు తీపి కబురు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీపావళి వరకు పెండింగ్ డి ఎ లు ఇవ్వకుంటే తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొట్ల రమేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్ , మున్నంగీ రఘు సీఓ మహమ్మద్ ఆసిఫ్ ఖాన్ బొక్క ఏలీయా ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్.వి నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా




కాజీపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట బాపూజీ నగర్ లో గల 47వ డివిజన్ బి.ఆర్.ఎస్.వి నాయకులు, 47వ సోషల్ మీడియా కన్వీనర్ గబ్బెట కరుణ్ (సిద్ధు) జన్మదినం సందర్భంగా మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి గబ్బెట కరుణ్ కు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే తరానికి యువతరం రాజకీయాలలో ముందు వరుసలో ఉండాలని, ఉన్నత చదువులు ఎంత ముఖ్యమో ప్రజా క్షేత్రంలో చదువుకున్న వారు ముందు వరుసలో ఉండాలని ప్రజా సేవకు పాత్రులు కావాల్సిన అవసరం యువతకు ఎంతైనా ఉందని వినయ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, బి ఆర్ ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, కొండ్ర శంకర్, అర్బన్ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, పోలపల్లి రామ్మూర్తి, బి ఆర్ ఎస్ వి నాయకులు బైరపాక ప్రశాంత్, రాకేష్ యాదవ్, శ్రీకాంతాచారి, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకువ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### వరంగల్ జెడి డాక్టర్ ఎం బాలకృష్ణ




దుగ్గొండి అక్టోబర్ 19( మేజర్ న్యూస్): పశువులకు సకాలంలో వ్యాధి నివారణ టీకాలు వేయించాలని వరంగల్ జెడి డాక్టర్ ఎం బాలకృష్ణ అన్నారు.శనివారం మండలంలోని నాచినపల్లి గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమమునుపరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, పశువులకు రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని శారద,సిబ్బంది గఫర్, కుమార్,రైతులు పాల్గొన్నారు.

## సిసిఐ తో పత్తి కొనుగోలు చేయాలి

### -వరికెల కిషన్ రావు



పరకాల రూరల్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్:సీసీఐ ఏర్పాటుచేసి పత్తి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ పత్తి రేటు 7521 ఉండగా ప్రైవేట్ వ్యక్తులు 6000 రూపాయలు నుంచి 6500 వరకు కొనుగోలు చేస్తున్నారని, రైతులు ఒక క్వింటాలుకు 1000 నుండి 1500 నష్టపోతున్నారని, ఒక రైతు సాధారణంగా 10 క్వింటాల పత్తి అమ్మితే పదివేల రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో వర్షం ప్రభావంతో నష్టపోయిన రైతులపై ప్రైవేటు వ్యక్తులు పత్తి కొనుగోలు చేస్తూ ఆర్థికంగా నష్ట పెడుతున్నారని అన్నారు. వెంటనే సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు లాభం చేకూర్చాల్సిందిగా ప్రభుత్వాన్ని కిషన్ రావు డిమాండ్ చేశారు.

## కల్లుగీతకార్మికసంఘ 67 వ వార్షికోత్సవంలోజెండా

### ఎగరేసినగ్రామఅధ్యక్షులుపల్లె వెంకట్రాములు



నెల్లికుదురు అక్టోబర్ 19 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలోకల్లుగీత కార్మిక సంఘం67వ వార్షికోత్సవాన్నిశనివారం కల్లుగీతకార్మిక సంఘంగ్రామఅధ్యక్షులుపల్లె వెంకట్ రాములుఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,జెండా ఆవిష్కరించారు.అనంతరంఆయన మాట్లాడుతూ గౌడ కార్మిక సంఘం అభివృద్ధి దిశగా నడవాలంటే కల్లుగీత కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు.మనం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులుముంజల వెంకట్రాములు,కార్యదర్శి గొల్లపెల్లి సురేష్,మాజీ పెద్ద గౌడ్ పెరుమాండ్ల సాయిలు,మాజీ సర్పంచ్ బొమ్మెర అశోక్ గౌడ్,బొమ్మెర ఎల్లగౌడ్,పల్లె యాకయ్య,కుమార్,గడ్డం కిరణ్,బొమ్మెర అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నేడు జరుగ బోయే మాల కుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి : తేజు మయి మాల కుల సంక్షేమ సంఘం



కాజీపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ మాల మహానాడు, తేజ మైయి మాల కుల సంక్షేమ సంఘం కాజీపేట రైల్వే ఆవరణలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు కాజీపేట పట్టన అధ్యక్షులు మర్యాల కృష్ణ మాట్లాడుతు అక్టోబర్ 20వ తేదీ ఆదివారము రోజున హసన్ పర్తి ం చింతగట్టు లో గల (కె.ఎల్.ఎన్) ఫంక్షన్ హాల్ లో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనము జయప్రదము చేయలని మర్యాల కృష్ణ పిలుపునిచ్చారు. బండి విజయకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగన్ని మార్చాలనే కుట్రతో క్రిమిలేయర్ పేరుతో రిజర్వేషన్ ఎత్తివేయాలని చూస్తున్న నేపథ్యంలో ఈ సమావేశం ఉంటుందని వారన్నారు. అందుకోసమని మాలలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమములో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్, సంగం న్యాయ సలహాదారులు కాన్దారి రాజమౌళి, పప్పుల గోవర్ధన్, సి.హెచ్. కొమ్మలు, గూడెపు కుమారస్వామి, ఈసారపు. సత్యనారయణ, పడిదేల శేఖర్, కొత్తరవి, పోతుల సాంబయ్య, బరాబరి ఉప్పల్ రావు, జానపట్ల యదగిరి, బోయిని వెంకట్రావు, బాదం కుమారస్వామి, బండారి. నర్సింగరావు, మన్నె ఓదేలు, రాంచందర్, జగపతిరామ్, భద్రయ్య, దార్ల వెంకటేషు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి



### బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద సురేష్

పరకాల రూరల్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6000 కోట్ల పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్లు విడుదల చేయక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రైవేటు విద్యాసంస్థలు అదేవిధంగా వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తున్న క్రమంలో విద్యార్థులు సర్టిఫికెట్స్ కావాలని వెళితే స్కాలర్షిప్లు పడలేదు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకువెళ్లాలని విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు . ఏమి చేయాలో అర్థం కాక కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందుల పడుతు అప్పో. సప్పో చేసి కడుతున్నారు.ఆర్థిక స్తోమత బాగాలేని విద్యార్థులు ఉద్యోగాలకు. పై చదువులకు దూరమవుతున్నారు .ప్రజా ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా స్కాలర్షిప్స్ విషయంపై దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరం అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న 6000 కోట్ల స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మడికొండ వరుణ్. మండల అధ్యక్షులు రాజ్ కుమార్. మరియు ఆశిష్ భరత్.తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి సైన్స్ సెమినార్లో దంతాలపల్లి విద్యార్థికి బహుమతి




### -అభినందించిన ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి

దంతాలపల్లి అక్టోబర్19 (సూర్య మేజర్ న్యూస్) మహబూబాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ లో జెడ్పి హెచ్ ఎస్ దంతాలపల్లి విద్యార్థిని బి. జోత్స్న,10 పదవ తరగతి,గైడ్ టీచర్ ఆర్ వేణుగోపాల్ సహకారంతో జిల్లాస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి విద్యార్థిని మరియు మరియు గైడ్ టీచర్ ను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ టి సురేందర్ గుప్త,స్కూల్ ఇంచార్జ్,శ్రీదేవి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను తనిఖీ చేసిన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల









## మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్

కొత్తగూడ అక్టోబర్ 19 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలో ని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను మహబూబాబాద్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ నిర్మల, కొత్తగూడ మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్ తో కలిసి శనివారం రోజున మండల కేంద్రంలోని ఓడిసీఎంఎస్, వెంకటేశ్వర,మల్లికార్జున,కోనాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర,పోగుల్లపల్లీ గ్రామంలోని పిఎసిఎస్ లను తనిఖి చేసి భౌతిక నిల్వలని, మిషన్ స్టాక్ రిపోర్టని, స్టాక్ రిజిస్టర్స్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ, ప్రతి డీలరు ఎరువులు పురుగు మందుల విత్తనాలకు సంబంధించిన, ఓ ఫామ్ కంపెనీ పిసీలను వారికి సంబంధించినటువంటి లైసెన్సులలో పొందు పరుచుకోవాలని అదేవిధంగా స్టాక్ నిలువలు, స్టాక్ రిజిస్టర్ లో పొందుపరచుకోవాలని తెలిపారు. ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ గోడౌన్ బ్యాలెన్స్, సమానంగా ఉండే విధంగా ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని వారు తెలిపారు. ఎవరైనా డీలరు నియమ నిబంధనలు పాటించని యెడల డిపార్ట్మెంట్ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అనంతరం ఓటాయి గ్రామంలో వరి సాగుపంటలను పరిశీలించి వరి కోతల అనంతరం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చే టప్పుడు పాటించవలసిన నియమాలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, ఎఈఓ రాజు, రైతులు పాల్గొన్నారు.

# మామిడి సాగులో సస్య రక్షణ చర్యలు మేలైన యాజమాన్య పద్దతులు పాటించాలి



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్(సూర్య): శనివారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మరిపెడ, మహబూబాబాద్, నర్సింహులపేట తదితర మండలాలో సాగులో ఉన్న మామిడి తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

జిల్లాలో మామిడి సాగును 13,006 ఎకరాలలో సాగు చేస్తున్నారని, మామిడి తోటలు ప్రస్తుతం ఇగురు, కొమ్మ దశలో వున్నాయని, మామిడి తోటలు ప్రతి సంవత్సరం కాపు కాయడానికి జులై-ఆగస్టు మాసాలలో కొమ్మ కత్తిరింపులు చేయాలని, ముదురు తోటలైతే పునరుద్ధరణ చేయాలని రైతులకు సూచించారు.జూలై-ఆగస్టు మాసంలో దుక్కి దున్ని సిఫారసు చేసిన మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వేయాలని, పచ్చి రొట్ట ఎరువులు కూడా వేసి పూత సమయంలో కలియదున్నాలని మామిడి తోటలు త్వరలో మొగ్గ దశకు చేరుకొని పూతకు వచ్చే అవకాశం ఉంది కనుక లీటర్ నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారి చేయాలని,మామిడి తోటలను ఆకుగూడు పురుగులు ఆశించి తోటను నష్టం చేస్తున్నాయని, నివారణకు లీటర్ నీటికీ రెండు మిల్లీ లీటర్ల క్లోరోపైరీఫాస్ ం ఒక మిల్లీ లీటర్ కరాటే కలిపి కాండం తో సహా చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు.చెట్టు చుట్టూ నేల మీద కూడా పిచికారి చేయాలని, పిచికారి చేసే ముందు కర్ర సహాయంతో గూళ్ళు అన్ని తీసివేసి పిచికారి చేయాలన్నారు.లేనిచో ఈ పురుగు వచ్చే మొగ్గలను, పూతను తినేస్తుందని అన్నారు.క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కొమ్మ కత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, సేంద్రియ పద్దతులు, బిందు సేద్యంతో నీటి సరఫరా, ఫర్టిగేషన్ ద్వారా ఎరువులు ఇవ్వడం, పచ్చి రొట్ట వాడకం, అధిక సాంద్రతలో మొక్కలు వేయటం, ఎత్తు మడుల పద్దతి పాటించడం, మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, కేసరి, అల్ఫాన్సో వంటి పండు రకాలు, పచ్చడి రకాలు, నూతన రకాలు సాగు చేయాలని రైతులను కోరారు.

### బీడీ టీమ్ లో పనిచేస్తున్న అంజయ్యకు అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ




మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య):-తెలంగాణస్టేట్ పోలీస్ అకాడమీ లో అక్టోబర్ 16 నుండి 19వరకు జరిగిన తెలంగాణ స్టేట్ ఫస్ట్ పోలీస్ డ్యూటీ మీట్ లోభద్రాద్రి జోన్ మహబూబాబాద్ జిల్లా బీడీ టీమ్ లో పనిచేస్తున్నా కే.అంజయ్యకు సీఐడీ ఛీఫ్ శిఖాగోయల్, పోలీసుఅకాడమీ డైరెక్టర్ అభిలాషబిస్త్, ఆడిషనల్ డిజీ స్వాతి లక్రా చేతులు మీదుగా రూమ్ సెర్చ్ గోల్డ్‌మెడల్ అందుకోవడం జరిగింది ఎవరైనా విఐపి, వివిఐపి లు ఒక ప్రదేశానికి వచ్చినప్పుడు వాళ్లు వుండే రూమ్ ని ఎలాంటి అనుమానా స్పద వస్తువులు వుండకుండా చూసుకునే విధానంలో తెలంగాణ రాష్టం నుండి 7 జోన్లు, 5 కమిషనర్ రేట్స్ పాల్గొన్నాయి మనజిల్లాకు గోల్డ్ మెడల్ రావడం జరిగిందని జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీఎస్, ఆర్ఐ అడ్మిన్,హెచ్ఎస్పీలు అంజయ్యకు అభినందనలు తెలియజేశారు.

# రఘు సేవలు అభినందనీయం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



కురవి అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): అనాధ పిల్లలకు నేనున్నా అని నిత్యవసర సరుకులు అందించి చేయూతనందించిన కురవి మండల కేంద్రానికి చెందిన యూట్యూబర్ గంగర బోయిన రఘు చేస్తున్న సేవలు అభినందనీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.శనివారం కురవి శివారులోని సిపిఐ కాలనీలో యూట్యూబర్ రఘు దాత శ్రీకాంత్ రెడ్డి కుమారుడైన సిద్ధాంత రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, వారి సహకారంతో తండ్రి తల్లి లేని ఇద్దరు చిన్నారులను తన దగ్గర సాకుతుండగా వారిని పోషించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వృద్ధురాలైన వాగుల పుల్లమ్మకు రెండు నెలల నిత్యవసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యూట్యూబర్ రఘు ఎక్కడ ఎవరికి ఇబ్బందులు వచ్చినా వారి సమస్యలను దాతలకు చేరవేసి వారి సహాయ సహకారాలతో పేద అనాధలను ఆదుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సహాయసహకారాలందిస్తూ ఉంటుందని ఆయన అన్నారు.నిత్యవసర వస్తువులే కాక ఇతర దాతలచే పిల్లలకు కొత్త దుస్తులు గ్యాస్ సిలిండర్ రఘు అందిస్తామన్నారు.కార్యక్రమంలో సిపిఐ కురవి గ్రామ కార్యదర్శి తురక రమేష్ కురియాల వీరన్న, వెంకటమ్మ సరస్వతి గట్ల విజయ నందిగామ జానకి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం వహించరాదు

### కళాశాల ప్రిన్సిపల్ ఆర్ పరశురాములు





గూడూరు అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం వహించరాదని చదువు ప్రతి ఒక్కరిని ఉన్నత స్థాయికి తీసుకెళుతుందని కళాశాల ప్రిన్సిపల్ ఆర్ పరశురాములు అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మొదటి సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థి విద్యార్థులు స్వాగతం పలుకుతూ ప్రెషర్స్ డే పార్టీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశు రాములు మాట్లాడుతూ విద్య చాలా ప్రాధాన్యత కూడినదని ప్రతి విద్యార్థి రోజు కళాశాలకు వచ్చి విద్యను అభ్యసించాలని , చదువు పట్ల నిర్లక్ష్యం వహించరాదని చదువు ప్రతి ఒక్కరిని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్తుందని కాబట్టి ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి పేరును తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ కు...రైతుకు భరోసా పోయినట్లే నా..?

### ఇదేనా రైతుల పట్ల..నీ సంస్కారం



మొగుళ్ల పల్లి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య ) ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా పోయినట్లే అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వ్యాఖ్యలు చేయడం పట్ల ఇదేనా తెలంగాణ రైతాంగానికి నువ్వు ఇచ్చే సంస్కారం అని చిట్యాల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్ యాదవ్, అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ రైతుల పట్ల నిర్లక్ష్యంగా మాట్లాడడం సరైంది కాదన్నారు. ఒక మంత్రిగా ఉండి రైతులకు అండగా నిలవాల్సిన మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తెలంగాణ యావత్తు రైతాంగాన్ని మోసం చేసినట్టే అన్నారు. అందుకు నిరసనగా మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో రైతుల పక్షాన మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని రైతు సోదరులందరూ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# జిల్లా ఓబీసీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



## జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ ప్రతినిధి అక్టోబర్19 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో శనివారం కాశిబుగ్గ జంక్షన్ లో సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదు ఇంచార్జి వన్నాల వెంకటరమణ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కందిమల్ల మహేష్,జిల్లా ఓబీసీ సభ్యత్వాల ఇంచార్జి కోమాకుల నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ పార్టీ సభ్యత్వ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని పలువురితో సభ్యత్వ నమోదలు చేయించడం జరిగింది. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర మంత్రివర్గంలో 70 శాతం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు చోటు కల్పించిందని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ బీసీలకు బద్ద వ్యతిరేక పార్టీగా అని వివరించారు. తెలంగాణలో సీఎం రేవంత్ వ్యతిరేక విధానాలతో ఓబీసీలు విసుగుపోయి బీజేపీ పట్ల ఆకర్షతులు అవుతున్నారని, ప్రస్తుతం బీజేపీలో ఓబీసీలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తున్న పార్టీ బీజేపీ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇంచార్జి కుసుమ సతీష్ బాబు,బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,బైరి శ్యాంసుందర్, ఇనుముల అరుణ్, మడిపెల్లి నాగరాజు గౌడ్, మల్లికార్జున్, బోడకుంట్ల శివశంకర్,మహమ్మద్ రఫీ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మిరప పంటకు కాండం కుళ్ళు నివారణకు

## బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ కంపెనీ నివారణ చర్యలు



మొగుళ్ళపల్లి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య )మిరప పంట సాగులో సస్య రక్షణ చర్యలు పాటిస్తే ఆధిక దిగుబడులు రావచ్చని, బొజ్జం వెంకటేష్ అన్నారు . శనివారం ఆయన మాట్లాడుతూ బహుళ జాతికి చెందిన బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంటల సాగు సస్య రక్షణ చర్యలు దిగుబడుల పెంపు తదితర అంశాల పై అవగాహన కల్పించారు. మిరప పంటల సాగు శాస్త్ర విదానాలను గురించి రైతులకు వివరించారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కవ ఆదామ%శీ% పొందెందుకు విత్తన ఎంపీక నుండి పంటల దిగుబడులు చేతికి అందేవరకు తీసుకున్న విధి విదానాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంపెనీ నూతన ఉత్పత్తుల నెమజెన్, వార్డెన్ ఎక్స్ట్రా, స్పినోషర్ మరియు డిఫెండర్ ను రైతులతో కలిసి ఆవిష్కరిం చారు .ఈ సదస్సు లో కంపెనీ రీజనల్ మేనేజర్ రజనీకాంత్, మార్కెటింగ్ మేనేజర్ శ్రావణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ శ్రీనివాస్, విష్ణువర్ధన్, వేణు చారి మరియు డి.జి.ఇ శ్రీరామ్ సతీష్ .కుమార్ పలుగొన్నారు.

## డీఎస్సీలో మార్గదర్శి బిఇడి

### కళాశాల విద్యార్థుల ప్రభంజనం




మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): –మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక మార్గదర్శి బి. ఇ.డి మరియు డి.ఇ.డి కళాశాలలో చదివిన 59 మంది విద్యార్థులు అక్టోబర్ లో 15 న ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్నారని ప్రిన్సిపాల్ డా. ఉమ్మగాని అరుణ్ కుమార్హా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో గుగులోత్ మౌనిక (బయోసైన్స్%రి%, బత్తుల కృష్ణరేణి %ళి% సోషల్%రి%, జంగం రేణుక (మాద%రి% ఉడుత వెంకన్న %ళి%తెలుగు%రి%, చింతల సబిత %ళి% తెలుగు%రి% నియామక పత్రాలు పొందారని అలాగే ఎస్ జి టిహాువిభాగంలో 54 మంది నియామక పత్రాలు పొందారనిహావీరంత మహబూబాబాద్ జిల్లాకే చెందినవారు కావడం గమనర్హం అన్నారు. ఒకేసారి ఒకే కాలేజిలో చదివిన 59 మందికి ఉద్యోగాలు రావటం పట్ల కళాశాల కరెస్పాండెంట్ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, డైరెక్టర్ సంధ్యారాణి, ప్రిన్సిపాల్ డా. ఉమ్మగాని అరుణ్ కుమార్, అధ్యాపకులు బాలాజి, చంద్రశేఖర్, భాస్కర్, హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

## బాల్య మిత్రునికి అంతిమ వీడ్కోలు



హన్మకొండ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:హనుమకొండ రాంనగర్ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే బాల్య మిత్రుడు రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ డా. వడ్డేపల్లి సత్యనారాయణ గుండెపోటు మరణించగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాల చైర్మన్ ఎం. డి అజీజ్ ఖాన్, పర్వతగిరి మాజీ జెడ్పీటిసి బానోత్ సింగిలాల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజన రైతులకు మాయ మాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టారు






**దెబ్బతిన్న పంటలను పరిశీలన కూడా చేయని స్థితిలో రెవిన్యూ వ్యవసాయ శాఖ**

**అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించే దిశగా పని చేయాలనీ డిమాండ్**

**రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**- ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ డిమాండ్**

బయ్యారం అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): ఏజెన్సీ మండలంలో మొక్కజొన్న తో పాటు వరి, పత్తి ప్రధానమైన పంటలు ఏజెన్సీలో ఉన్న గిరిజనులు, గిరిజనేతర రైతాంగం మొక్కజొన్న పంటను విస్తృతంగా సేద్యం చేస్తారని, దీన్ని ఆసరా చేసుకున్న వ్యాపార వర్గాలు ఆదివాసీ గిరిజన రైతులకు అధిక దిగుబడులు వచ్చి లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టి ఏజెన్సీ రైతులను తీవ్ర నష్టపరిచారాని ఈ రోజు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకి వినతి పత్రం అందించారు. అనంతరం ఎ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన ఆదివాసీ రైతులు వేలాది రూపాయలు పెట్టి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు అధిక దిగుబడులు వస్తాయని ఆశించారని కానీ వారికి నిరాశ మిగిలిందని, ఈ ప్రైవేటు వ్యాపారుల వద్ద వేలాది రూపాయలు వడ్డీకి తెచ్చి ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేస్తే మొక్కజొన్న కంకులు రాక దిగుబడి రాని స్థితి ఉందని, అతివృష్టి వలన పంట నష్టపోయి రైతులు తీవ్రమైన నష్టానికి గురయ్యారని దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు కనీసం పరిశీలన కూడా చేయని స్థితి నెలకొని ఉందని అన్నారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు మార్కెట్లో అమ్ముతున్న రెవెన్యూ శాఖ గాని, వ్యవసాయ శాఖ అధికారులు కానీ ఏమాత్రం చర్యలు తీసుకోకుండా, పంట నష్టం పై కూడా చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తక్షణమే నకిలీ విత్తనాలు అమ్మిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అలాగే అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం చెల్లించే దిశగా పని చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ కే ఎమ్ ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రామగిరి బిక్షం, భానోత్ నరసింహ, నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు మురళీకృష్ణ, గంగారం బిక్షం, శివారపు శ్రీధర్ నేతకాని రాకేష్, బోనగిరి మధు, చైతన్య తదితరులు పాల్గొన్నారు..

## నేడు ఐఎన్టియూసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీధర్ రాక



తొర్రూర్,ఆక్టోబర్19,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రానికి ఆదివారం ఐఎన్టియూసి 327 రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఇనుగాల శ్రీధర్ రానున్నట్లు తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు పాషా,స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సికిందర్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎన్ టి యూ సి -327 తొర్రూర్ డివిజన్ స్థాయి కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీధర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్, వస్తున్నారు.కావున ఉదయం 10 గంటలకు తొర్రూర్ పట్టణ కేంద్రంలో ని పాలకేంద్రం నుండి మహబూబాబాద్ క్రాస్ రోడ్డు లోని రేగురి నర్సయ్య ఫక్షన్ హాల్ వరకు బైకు ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.అనంతరం విద్యుత్ ఉద్యోగుల సమస్యల పై సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యమానికి ఎన్ పి డి సి ఎల్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,తదితర రాష్ట్ర నాయకులు, కంపెనీ, జిల్లా నాయకులు, హాజరౌతారని ఈ కార్యక్రమాన్ని విద్యుత్ కార్మికులు, ఆర్టిజన్ లు, ఔట్ సోర్స్ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టి బాబును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



బచ్చన్నపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ మండలం లోని విఎస్ నగర్ గ్రామములో నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలియ చిట్టి బాబు భార్య కాలియ శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం అక్కడికి చేరుకొని శాంతమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాలియ చిట్టిక్ బాబుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు..అనంతరం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు వడ్డేపల్లి మల్లా రెడ్డి మూషిని రాజు, కోనేటి స్వామి, బి ఆర్ ఎస్ నాయకులు కృష్ణంరాజు,మాజీ,వైసీపీ కల్లూరి అనిల్ రెడ్డి, చల్ల ఇండస్ట్రీస్ అధినేత చల్లా శ్రీనివాసరెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి



**చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేతా వెంకట చారి**

బచ్చన్నపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్లను రైతులు సద్వినియోగం చేసుకో వా లని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేత వెంకన్న అన్నారు. బచ్చన్నపేట మండలం కోడవటూర్ గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంబించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట మీద నిలబడి రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు,రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని వారు సూచించారు.క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300, సన్న ధాన్యముకు 2800 రేటును ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాలరెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి , ఎండి మసూద్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, మట్టి బాలరాజు ,నీల రమేష్ ,తిరుపతిరెడ్డి, మైపాల్ రెడ్డి, యువ నాయకుడు ఎద్దు హరీష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.